తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం,06.11.2024 | పేజీలు : 08
Follow :



## పురాతన దేవాలయాలను
# అభివృద్ధి చేసుకోవాలి
### కేంద్ర మంత్రి బండి సంజయ్



**కోనరావుపేట(జనంసాక్షి):** మామిడిపల్లి కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి కోదండ రామస్వామి ఆలయాన్ని మంగళవారం సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో వారిని సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతనమైన మామిడిపల్లి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పురాతనమైన దేవాలయాలు ముఖ్యమైనవి వాటి అభివృద్ధి చేసుకోవడం అవసరమని అన్నారు అనంతరం కొనరావుపేట మండల కేంద్రంలో కార్యకర్తలతో మాట్లాడారు కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు మల్కపేట గ్రామంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో ఆయనను సన్మానించారు అనంతరం సంఘ భవనానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ధర్మారంలో గ్రామస్తులు గ్రామ అభివృద్ధికి నిధులు అందించాలని కోరగా నిధులు అందజేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో. భాజపా నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ , సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్,, భాజపా రాష్ట్ర నాయకులు గోపాడి సురేందర్ రావు, మండల భాజపా నాయకులు గొట్టే రామచంద్రం, మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ, బీజేవైఎం నాయకులు బాలాజీ, నాయకులు మోతె గంగారెడ్డి పాల్గొన్నారు

## కులగణన దేశంలోనే
# చారిత్రాత్మకం
### సర్వేను ప్రజలంతా...విజయవంతం చేయాలి
### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు.



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 05 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఈనెల 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని, ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ... ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని తెలిపారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని, ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలోని సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంచాలన్నదే రాహుల్ గాంధీ సిద్ధాంతమని, అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతున్నదని తెలిపారు.తెలంగాణలో నిర్వహిస్తున్న కుల గణన దేశంలోనే రోల్ మోడల్ గా నిలవబోతున్నదని పెండింగ్ లో

మిగతా 2లో..



## విలేఖరి భార్య చికిత్సకు ఆర్థిక సహాయం

**ఎడపల్లి, నవంబర్ 5 ( జనంసాక్షి )**

ఎడపల్లి మండల కేంద్రంకు చెందిన సీరియర్ పాత్రికేయులు కందునూరి నరహరి గౌడ్ భార్య గత నాలుగు రోజుల క్రితం బ్రెన్ స్ట్రోక్ రావడంతో హైదరాబాద్ కొంపల్లిలో గల వెల్ నెస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని ఎడపల్లి మండల బీజేపీ సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ మంగళవారం హాస్పిటల్ కు వెళ్లి ఆమెను పరామర్శించి చికిత్స కోసం తనవంతుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు నరహరి గౌడ్ కుటుంబాన్ని ఎడపల్లి మాజీ సర్పంచ్ మాణిక్ ఎల్లయ్య యాదవ్, తాజా మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, కుర్నాపల్లి మాజీ ఎంపీటీసీ వెంకయ్య గారి రాంరెడ్డి తదితరులు పరామర్శించారు.



## పట్టభద్రుల అందరికీ రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్
### కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవిందర్ సింగ్

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :** మంగళవారం హుస్నాబాద్ పలు ప్రభుత్వ ప్రయివేట్ విద్య సంస్థలలో ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ మేయర్ సర్దార్ రవిందర్ సింగ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, వరంగల్ జిల్లాలలోని పట్టభద్రులు అందరితో పాటు ప్రభుత్వ, ప్రయివేట్ ఉపాధ్యాయులకు ఒక్క రూపాయికే ప్రమాద భీమా (ఇన్సూరెన్) చేయిస్తామని కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవిందర్ సింగ్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వం , ప్రయివేట్ విద్య సంస్థల ఉపా ధ్యాయులు, పట్టభద్రులుతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... తన రాజకీయ ప్రస్థానాన్ని వారితో పంచుకున్నారు. తాను కరీంనగర్ మేయర్ ఉన్నప్పుడు రూపాయికే నల్లా కనెక్షన్ తో పాటు ఒక్క రూపాయికే అంత్యక్రియల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ సందర్భంలో దేశ వ్యాప్తంగా కరీంనగర్ ను పేరు ను భారతదేశంలో గుర్తించే విధంగా పేరు తీసుకొచ్చారనిగుర్తు చేశారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో దిగుతున్నానని తనను ఆశీర్వదిస్తే ఎమ్మెల్సీగా పట్ట భద్రులు, ప్రభుత్వ-ప్రయివేట్ టీచర్ల సంక్షేమానికి

మిగతా 2లో..

## రైతులకు త్వరగా డబ్బులు చెల్లింపు అయ్యేలా చూడాలి
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**రామగిరి,జనంసాక్షి:** రైతులకు త్వరగా డబ్బులు చెల్లింపు అయ్యేలా చూడాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని పేరపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని, ప్రతి రోజు వడ్ల తేమ శాతం రికార్డు చేయాలని, ప్రమాణాల ప్రకారం 17 శాతం తేమ రాగానే వడ్లు కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపి.ఎం.ఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బులు చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

మిగతా 2లో..



## కొనుగోలును పరిశీలించిన తహసిల్దార్



పెద్ద కొడప్గల్ (జనంసాక్షి): మండలంలోని చిన్న తక్కడపల్లి గ్రామ శివారులో కొనుగోలు చేస్తున్న వరి ధాన్యాన్ని మంగళవారం తాహసిల్దార్ దశరథ్ పరిశీలించారు. వరి ధాన్యాన్ని పరిశీలించి 17 శాతం లోపు తేమా ఉండేలా

మిగతా 2లో..

# నన్ను గెలిపిస్తే ప్రశ్నించే గొంతును అవుతా..





**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గోపాలం విద్యాసాగర్.**

ఆర్మూర్, నవంబర్ 5 (జనం సాక్షి): విద్యారంగ, నిరుద్యోగ యువత, ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను కాబట్టి ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, రిటైర్డ్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ గోపాలం విద్యాసాగర్ చెప్పారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను డిగ్రీ కళాశాలలో 33 ఏళ్లు అధ్యాపకునిగా, ప్రిన్సిపాల్ గా పని చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా, తెలుగుదేశం పార్టీలో శ్రేయోభిలాషిగా ఉన్నానని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఉద్యమ నేత కేసీఆర్ తో కలిసి పనిచేసి బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నానని

మిగతా 2లో..



## హామీలు వెంటనే అమలు చేయాలి

**(టి జె ఎస్ ఆర్ టి సి) జేఏసీ చైర్మన్ కొమురయ్య**

పెద్దపల్లి,నవంబర్ 05(జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నిలకల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని( టి జి ఎస్ ఆర్ టి సి) జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం, రాష్ట్ర జేఏసీ నాయకుల పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు పలు హామీలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అందులో భాగంగానే పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జేఏసీ చైర్మన్ కొమురయ్య, వైస్ చైర్మన్ వంగర శ్రీనివాస్, కన్వీనర్ మాతంగి తిరుపతి, ఎస్ లింగయ్య , ఎం లింగయ్య , కే. రమేష్ టి శ్రీనివాస్ బి దేవేందర్, జి రమేష్ , కె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్‌కి వినతి



సుల్తానాబాద్,నవంబర్ 05(జనంసాక్షి) : సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లును పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పి యు డి ఎసాధన సమితి సభ్యులు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ. నెంబర్ 165 లో పెద్దపల్లి నియోజకవర్గాన్ని కలుపుకొని (రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ)ని ఏర్పాటు చేయడం వల్ల పెద్దపల్లి అస్తిత్వానికి,అభివృద్ధికి గొడ్డలిపెట్టుగా భావిస్తున్నామని,పి యు డి ఎ కోసం వారు చేస్తున్న పోరాటాన్ని వివరించి సుల్తానాబాద్ పురపాలక సంఘం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి అందులో యు డి ఎను పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటిగా మార్చాలని బలపరుస్తూ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరుతూ పి యు డి ఎ సాధన సమితి సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయమై సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు సానుకూలంగా స్పందించి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి యు డి ఎసాధన సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలును పరిశీలించిన తహసిల్దార్

ఎండబెట్టాలని, మట్టి, రాళ్లు, చెత్త, తాలు లేకుండా నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రేపు కారఖానగడ్డ మహ్ మూదీయా మస్జిద్‌లో

# ఆధ్యాత్మిక సదస్సు

**మాలేగావ్‌కు చెందిన మౌలానా ఉవేజ్ ఖాన్ ఆధ్యాత్మిక ప్రసంగం**



**కరీంనగర(జనంసాక్షి):**నగరంలోని కార ఖానగడ్డ హుస్సేనీపురలోని మస్జిదే మహ్ మూదీయా లో గురువారం రాత్రి మగ్రిబ్ నమాజ్ అనంతరం ఆధ్యాత్మిక సదస్సు జల్సా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజి యస్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్య క్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మోహియోద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలామతే ఖయామత్..జుహూరే మెహ్ది, నూజూలే ఈసా, ఖురూజె దజ్జాల్, కబ్ కౌన్, కహా అనే అంశాలపై మహారాష్ట్రలోని మాలేగావ్ పట్టణానికి చెందిన మౌలానా ముఫ్తి ఉవేజ్ ఖాన్ ఆధ్యాత్మిక ప్రసంగం ఉంటుందన్నారు. కావున కరీంనగర్ పట్టణానికి చెందిన ముస్లింలందరూ ఈ ఆధ్యాత్మిక జల్సా సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మొదటి ప్రాధాన్యత ఓటును వేసి నన్ను గెలిపించండి

**పలు ప్రైవేటు విద్యా సంస్థలలో ప్రచారం నిర్వహించిన శేఖర్ రావు**

**ప్రచారం లో దూసుకుపోతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు.**



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 05 (జనంసాక్షి)** :రామడుగు మండల కేంద్రంలోని వెలిచాల, గోపాల్ రావుపేట పలు ప్రయివేట్ విద్యా సంస్థలలో ప్రగతి హైస్కూల్ , కిడ్స్ స్కూల్, సరస్వతి హైస్కూల్ , వినర్స్ స్కూల్ ప్రభుత్వ స్కూల్ టీచర్స్ , ప్రయివేట్ టీచర్స్ తో ఓటు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... మొదటి ప్రాధాన్యత ఓటును వేసి నన్ను గెలిపించాలని కోరారు. నాకే ఎందుకు ఓటు వేయాలి అనేదానికి ఆయన మాట్లాడుతూ... కరోనా సమయం లో రాష్ట్ర ప్రభుత్వ తో పోరాడి మన మండల ప్రయివేట్ టీచర్స్ కి 25కేజీ సన్నం బియ్యం, రాష్ట్ర ప్రభుత్వ నుండి 2000 రూపాయలు కష్ట సమయంలో వచ్చేలా చేసిన గొప్ప నాయకుడు యాదగిరి శేఖర్ రావు అని ప్రయివేట్ స్కూల్స్ కి ఒక గౌరవం వచ్చేలా చేసింది యాదగిరి శేఖర్ రావు, 20 వంవత్సరాలు ట్రస్మా ప్రయివేట్ స్కూల్స్ ఉపాధ్యాయుల కోసమే సేవ చేసిన నాయకుడు యాదగిరి శేఖర్ రావు అని అన్నారు. ప్రయివేట్ టీచర్స్ కి డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్ల పథకం వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడే సత్తా ఉన్న నాయకుడు యాదగిరి శేఖర్ రావు అని ఒక రైతు చనిపోతే 5 లక్షల భీమా ప్రభుత్వం ఇస్తుందని, ఒక కార్మికుడు ప్రమాదం లో మరణించిన 7 లక్షల ప్రమాద భీమా ఇస్తుందని, కానీ ఒక మంచి సమాజానికి బాటలు వేసే మన ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 10 లక్షల బీమా కోసం, 10 లక్షల ఆరోగ్య సంరక్షణ కోసం ఆ నిధులను ఖర్చు ఎందుకు చేయకూడదని ఆయన డిమాండ్ చేస్తా అని, కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయుల తరఫున మాట్లాడే గళంగా ఉండడానికి తాను ముందుకు వచ్చానని అన్నారు. నిరుద్యోగులకు కూడా అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడంలో మరిచిపోతున్నాయని పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ప్రభుత్వం నుండి వాటిని వచ్చేలా ఒత్తిడి తీసుకొని వస్తానని అన్నారు. 22సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలపై పోరాటం చేశానని ఇంతే కాకుండా ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యల కోసం పోరాటం చేసిన విషయం అందరికీ విధితమే తాను ఇండిపెండెంట్ గా పోటీలో ఉన్నట్లు తనకు అన్ని విద్యార్థి సంఘాల, రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, స్వచ్ఛంద సంస్థల మద్దతు ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా తమకు తెలిసిన పట్టభద్రుడు ని ఓటర్లుగా నమోదు చేయించాలని మీ సమస్యలపై పోరాటం చేసే ఆకాశం నాకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపుల శ్రీనివాస్, అన్నదానం రాధ కృష్ణ, ఆనంద రెడ్డి, ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ కొత్త సతీష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పచ్చునూరి సురేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కులగణన దేశంలోనే చారిత్రాత్మకం

ఉన్న దశాబ్దాల ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలుగా జన గణన చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన నిర్వహిస్తుండడంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే పరిస్థితి వస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వే తో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమన్యాయం, సమాన హక్కులు లభిస్తాయని, ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

## రైతులకు త్వరగా డబ్బులు చెల్లింపు అయ్యేలా చూడాలి

వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వర్షం వస్తే రైతులకు ధాన్యం నష్టపోకుండా వెంటనే టార్పాలిన్ కవర్లు అంద జేయాలని కలెక్టర్ సూచించారు. కమాన్ పూర్ ఏపిఎం శైలజా శాంతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### నన్ను గెలిపిస్తే ప్రశ్నించే గొంతును అవుతా..

చెప్పారు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరినట్లు తెలిపారు. నిజామాబాద్ గిరిరాజ్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న సమయంలో పిడిఎస్ యు లో పనిచేశానన్నారు. తనను పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపిస్తే ప్రశ్నించే గొంతుగా ఉంటానన్నారు. ప్రస్తుతం కొందరు రాజకీయ నాయకులు స్వార్థం కోసం శాసనమండలికి వస్తున్నారని విమర్శించారు. ప్రైవేట్ కళాశాలలో విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ఫీజుల విడుదలలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని జాప్యం చేసిందన్నారు. విద్యావంతులకు సంబంధించిన అన్ని అంశాలు తనకు తెలుసు కాబట్టి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. డిగ్రీ చదువుకున్న విద్యావంతులు బుధవారం సాయంత్రం లోగా తమ ఓటు హక్కును తహసిల్దార్ కార్యాలయాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఓటరు రిజిస్ట్రేషన్ ప్రక్రియ నత్తనడకన కొనసాగుతుంది కాబట్టి ఎన్నికల కమిషన్ మరింత గడువు ఇవ్వాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సత్యనారాయణ, వినయ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### పట్టభద్రుల అందరికీ రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్

దేశంలో ఎక్కడా లేని విధంగా సంస్కరణలు తీసుకొస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, గొట్టం మహేష్, పొన్నం అనీల్ గౌడ్, నాగరాజు, తేజ్దీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అభివృద్ధికి నిధులుకేటాయించడంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్**




**కరీంనగర(జనంసాక్షి):**కరీంనగర్ అభివృద్ధికి నిధులుకేటాయించడంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పది నెలల కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ చీకటి నగరంగా మారిందని ప్రజలను ఇబ్బందులు పెట్టి సంతోషపడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమా..ప్రజలకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. కరీంనగర్ అభివృద్ధిపై అటు కేంద్ర మంత్రి బండి... ఇటు రాష్ట్ర మంత్రి పొన్నం చొరవ చూపాలని కోరారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం స్వరాష్ట్రంలో పండుగలను గొప్పగా నిర్వహించిందని కాంగ్రెస్ పాలనలో పండుగల ప్రభావం లేకుండా పోయిందని దీపావళి పండుగ వేళ దక్షిణ భారతదేశంలో 2వ దైన తీగెల వంతెన చీకట్లో మగ్గిపోయింది. తీగల వంతెన పై ఉన్న ఎల్ఈడీ లైట్లు, రోడ్డుకు ఇరువైపులా ఉన్న లైట్లు చెడిపోతే పట్టించుకునే వారు లేకుండా పోయారని అన్నారు. ఎన్టీఆర్ విగ్రహం నుండి ఒద్యారం వరకు ఏర్పాటు చేసిన లైట్లలో సగం వెలగడం లేదు. ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నగరంలో 14 జంక్షన్ లను లేటెస్ట్ ఫౌంటెన్ లతో గొప్పగా అభివృద్ధి చేస్తే... ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో వాటి పరిస్థితి మూన్నాళ్ళ ముచ్చటగా మారిపోయిందని అన్నారు. కొత్తగా మంజూరు చేసి ఏర్పాటు చేయడం మాట పక్కన పెడితే... ఉన్నవాటికి మరమ్మత్తులు చేయించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ పాలకులకు లేకుండా పోయింది. మేము కొత్తగా ఏర్పాటు చేయమని చెప్పడం లేదు ఉన్న వాటికి మరమ్మత్తులు చేపించాలని కోరుతున్నాం అని అన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి రోడ్లు చెడిపోతే చివరకు మరమ్మత్తులు కూడా చేయించలేని పరిస్థితిలు నెలకొన్నాయి. స్వరాష్ట్రంలో అటు బిఆర్ఎస్ ప్రభుత్వం, ఇటు మాజీ మంత్రి గంగుల కరీంనగరాన్ని, హైదరాబాదు తర్వాత రెండవ గొప్ప నగరంగా తీర్చిదిద్దితే, గడిచిన 10 నెలల పాలనలో కాంగ్రెస్ చీకటి నగరంగా తీర్చిదిద్దిందని అన్నారు. . కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిపోయింది... తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచిపోయింది... కానీ ఇప్పటివరకు అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదని అన్నారు. పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు,బిఆర్ఎస్ పార్టీ 55 డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, బిఆర్ ఎస్ పార్టీ 37వ డివిజన్ అధ్యక్షులు ఆరె రవి గౌడ్, 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు నాగుల కిరణ్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, అను మల్ల ఉమా శంకర్ పాల్గొన్నారు.

# రైతులకు సమస్యలు రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

## తాండూర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**నాగిరెడ్డిపేట్,నవంబర్ 5 (జనం సాక్షి)**...వరి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని,రైతులకు సమస్యలు రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున నాగిరెడ్డిపేట్ మండలం తాండూర్ గ్రామాల్లోని వరి ధాన్యం కేంద్రాలను కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ,కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యంను పరిశీలించి కాంటా వేయాలని, బస్తాల్లో నింపిన ధాన్యంను సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు.రైతులకు సంబంధించిన వరి ధాన్యం సేకరణ, బ్యాంకు ఖాతా,తదితర వివరాలను ట్యాబ్లో నమోదు చేయాలని అన్నారు.రైతులకు రెండు,మూడు రోజుల్లో డబ్బులు చెల్లింపులు జరిగేవిధంగా చూడాలని అన్నారు.తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి కలెక్టర్ను మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్,పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్,ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు,జిల్లా సహకార అధికారి రాంమోహన్,మండల ప్రత్యేక అధికారి రత్నం, స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీఓ ప్రభాకర్ చారి,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,నాయకులు రామచందర్ రెడ్డి,సంగయ్య,బెస్త ఫరూక్,ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం పరిశీలన



**పిట్లం,నవంబర్05,(జనం సాక్షి)** మండల పరిధిలోని బొల్లక్పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వ లక్ష్యం ప్రకారం వరి కొనుగోలు జరపాలని సంబధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు.ధాన్యం విక్రయించిన రైతుల వివరాలు వెంటనే ట్యాబ్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రదీప్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్




**మల్లాపూర్ నవంబర్05 (జనంసాక్షి)** మండలంలోని చిట్టాపూర్, ముత్యం పేట్, సాతారం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. అనంతరం మండలంలోని రేగుంట గ్రామంలో మల్లన్న స్వామి దేవాలయం భజన మండపానికి శంకుస్థాపన చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం రూ 10 లక్షల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. యాదవ సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సిర్పూర్ గ్రామానికి చెందిన సహినా బేగం కు మంజీరైన లక్ష రూపాయల చెక్కు , సాతారంకు చెందిన జంబు కల తిక్కకు సి ఎం ఆర్ చెక్కును అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ,డైరెక్టర్లకు ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏపీఎం.దేవరాజు, మాజీ ఎంపీటీసీ ఏనుగు రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చౌడరపు శ్రీనివాస్ ,చిట్టాపూర్ సొసైటీ చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి, సాతారం మాజీ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు పార్టీ నాయకులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణ శిక్షణ ప్రారంభం



**కమ్మర్పల్లి05నవంబరు(జనంసాక్షి)** ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం రోజున జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు ప్రారంభించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఝాన్సీ లక్ష్మీబాయి ఆత్మ రక్షణ శిక్షణను సెకండరీ విద్యార్థినిల ఆత్మ రక్షణలో భాగంగా కరాటే లో శిక్షణ ఇవ్వడానికి శిక్షకులను నిజామబాద్ జిల్లా సాధ్యిలో ఎంపిక చేసి పాఠశాలకు పంపడం జరిగిందని విద్యార్థిని శిక్షకులు చెప్పిన విధంగా కరాటే లో శిక్షణ పొందాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిడి నాగభూషణ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిఆర్పిలు కరాటే శిక్షకులు రోహిత్ పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ల మహాధర్నా విజయవంతం చేయండి



**గంభీరావుపేట నవంబర్ 5 (జనం సాక్షి)**గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో ఉన్నటువంటి ఆటో యాజమాన్యాల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని, విజయవంతం చేయాలని ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు, ఈ బదులఖాన్ పిలుపునిచ్చాడు. ఇబాదుల్లా ఖాన్ మాట్లాడుతూ, ఫ్రీబస్ మూలంగా ఆటో యాజమాన్యాల బ్రతుకులు రోడ్డును పడ్డాయని ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని, మహాలక్ష్మి పథకం, ఫ్రీ బస్సుల వలన ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆటో డ్రైవర్లకు 10 లక్షల రూపాయలు ఇచ్చి వారి ఆదుకోవాలని ఆరుగారింట్లో భాగంగా మహాలక్ష్మి పథకం వలన నష్టపోయిన ఆటో డ్రైవర్లకు. 15 వేల రూపాయలు ఇచ్చి మీ హామీను నెరవేర్చాలని, మరియు రవాణా రంగ కార్మికుల కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, యాక్సిడెంట్ బీమాను 10 లక్షల రూపాయలకు పెంచి సాధారణ మరణాలకు, వర్తింపజేసేలా చేయాలని 50 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటారు వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని ,ప్రైవేటు ఫైనాన్సియల్ల దోపిడీ అరికట్టాలని రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు ఆటో పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు . ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి ఆటో యూనియన్ల డిమాండ్, కోరుకుంటున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఇబాదుల్లా ఖాన్, తో పాటు ఉపాధ్యక్షుడు, గుడి బట్టు ఆశయ గారి కార్తీక్ గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా మహాకవి దాశరథి వర్ధంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 5 (జనంసాక్షి).**వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీలోనీ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మహాకవి దాశరథి కృష్ణమాచార్య 37 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాతికేళ్ల వయసుకే మహాకవిగా దాశరథి కీర్తి గడించాడని, ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలనే తత్వమే దాశరథిని ఇంతటీ వాడిని చేసిందన్నారు.నిజాం పాలకుల చేతిలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కోల్పోయి జీవచ్ఛవాల్లా బ్రతుకుతున్న తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చి నిజాం పాలనపై అక్షర శరాలు సంధించి దిక్కార స్వరం వినిపించిన ఉద్యమ వైతాళికుడన్నారు.ఓ నిజాం పిశాచమా.. కానరాదు.. నిన్ను బోలిన రాజు మాకెన్నడేని , నా తెలంగాణ కోటి రతనాల వీణ అని ఎలుగెత్తి ప్రపంచానికి చాటి చెప్పినమహనీయుడన్నారు.నిజాం రాజుల పాలన,పెత్తందార్లు ,భూస్వాముల అరాచకాలపై తెలంగాణ ప్రజల కన్నీళ్ళను అగ్నిధారలుగా మలిచి .. రుద్రవీణలు మోగించి ప్రజల్లో చైతన్యం నింపాడన్నారు. పేదరికం ఒక భావన మాత్రమేనని కూడు,గూడు, గుడ్డ కొరతే దారిద్ర్యం కాదని సమాజంలో తాను ప్రేమించే వారు, తనను ప్రేమించే వారు లేకపోవడమే నిజమైన పేదరికమంటూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఊపిరి ఉన్నంతవరకు ఆచరించి పోరాడిన వ్యక్తి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, బుడంగారి విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొగాకు వాడకం నివారణపై సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన

**బోయినిపల్లి,నవంబర్ 05 (జనం సాక్షి)**రాజన్న సిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం కొత్తపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన నిర్వహించారు.డ్రగ్స్,తంబాకు మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని,పొగాకు వాడకం వల్ల జీవితాలు పాడు అవుతాయని అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ప్రదర్శించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచాయతి సిబ్బందికి అందించాలని, పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు.సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని,తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు,కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ లావణ్య, కిన్నర శ్రీలత, అనుముల శిరీష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరం

## గోదావరిఖని ఏసీపీ మడత రమేష్




**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 05 (జనంసాక్షి):** విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమని తద్వారా శరీర దౌర్ఢ్యాన్ని పెంపొందించుకోవచ్చని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం కరాటేలో ఆరు గోల్డ్ మోడల్స్ సాధించిన విద్యార్థులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై గోల్డ్ మోడల్స్‌ని అందజేసి మాట్లాడారు. ఈ నెల 3న మార్షల్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్, కూకట్‌పల్లిలో నిర్వహించిన ఐదవ కరాటే తైక్వాండో జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కటాస్ విభాగంలో పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు బంగారు పతకాలు, ఒక విద్యార్థి రజత పతకం సాధించడం అభినందనీయమన్నారు. విద్యతోపాటు క్రీడల అవసరమని తద్వారా శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవచ్చున్నారు. అలాగే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని విద్యార్థి దశలోనే అన్నిట్లో శిక్షణ పొందాలన్నారు. చెడు అలవాట్లకు పోకుండా క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ ప్రసాదరావు, పాఠశాల హెచ్‌ఎం రవీందర్ రావు, ఉపాధ్యాయులు వనిత, రిజ్వానా, సుహాసిని, అమల, మాధవి, నిరుప, హరిత తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఐక్య వేదిక జిల్లా ఉపాధ్యక్షురాలిగా విజయ



**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 05 (జనంసాక్షి) :** తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా ఉపాధ్య క్షురాలిగా భీమనాథి విజయచంద్రశేఖర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా తెలంగాణ చేనేత ఐక్య వేధిక సభలో అధ్యక్షుడు ఆడెపు శంకర్ నియమాక ఉత్తర్వులను అందజేశారని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, జిల్లా అధ్యక్షుడు ఆడెపు శంకర్, కాలని పద్మశాలి సంఘం కుటుంబ సభ్యులందరికి అభినందనలు తెలిపారు. ఆనంతరం ఆమె మాట్లాడుతూ.... పద్మశాలి జాతి చైతన్యం కోసం, చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## ఎంపీడీవో బీరయ్యను సన్మానించిన గొల్ల కురుమ సంఘం నాయకులు



ముస్తాబాద్ నవంబర్ 5 (జనం సాక్షి) ముస్తాబాద్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో ముస్తాబాద్ ఎంపీడీవో గా నూతనంగా వచ్చిన బీర్ల బీరయ్య గారిని శాలువా కప్పి సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గొల్ల,కురుమ సంఘ నాయకులు రాగం నాగరాజు, బైతినవీన్, కోడే శ్రీనివాస్, కంతుల బాలయ్య, తాడేపు రవి, శీల శ్రీనివాస్, జిగిరి కుమార్, బండారి యాదగిరి, కంతుల రాజు, తాడెపు అనీల్, బైతి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## కంపోస్ట్ షెడ్డును పరిశీలించిన జడ్పీసీఈవో



**పెద్ద కొడప్గల్ 05 నవంబర్ 2024 (జనం సాక్షి):** మండలంలోని బూరుగుపల్లి గ్రామ పంచా యతీ కంపోస్టు షెడ్డు ఇటీవల కూలిపోవడంతో మంగళవారం జడ్పీ సీఈవో చందర్ నాయక్ పరిశీలించారు. కంపోస్టు షెడ్డు కూలిపోవడానికి గల కారణాలపై విచారణ జరిపారు. ప్రస్తుత పరిస్థితిని, పునర్నిర్మాణం కొరకు ఉన్నతాధికారులకు నివేదికను అందజేయనున్నట్లు జడ్పీ సీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, ఏపీవో, టిఏ, పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.

# నేడే సమగ్ర కుటుంబ సర్వే

**ముస్తాబాద్ నవంబర్ 5 (జనం సాక్షి)**ముస్తాబాద్ కేంద్రంలో నేడే సమగ్ర కుటుంబ సర్వే (కులగణన) చేపట్టనుంది. ప్రతి ఇంటికి వెళ్లి దాదాపు 75 ప్రశ్నలతో ప్రభుత్వ సిబ్బంది సర్వే చేయనున్నారు.కుటుంబ యజమాని, సభ్యుల వివరాలు, ఫోన్ నంబర్లు, వారు చేసే పని, తీసుకున్న రుణాలు, ఆస్తులు వంటి వివరాలను నమోదు చేస్తారని సమాచారం. ఈ నెలాఖ రులోగా సర్వే పూర్తి భావిస్తోంది. సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్ వేసేలా ఏర్పాట్లు చేసింది.

# ప్రభుత్వం ఆర్టీసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




**సిరిసిల్లటౌన్‌నవంబర్5(జనం సాక్షి)**తెలంగాణ ఆర్టీసి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కారించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మెన్ ఎల్. రాంరెడ్డి కోరారు. మంగళవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూగత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు పలు హామీలు ఇచ్చిందని.11 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం హామీలు అమలు చేయలేదన్నారు. ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి గెజిట్ విడుదల అయినందున అపాయింటెడ్ డేట్ ప్రకటించి జీవో విడుదల చేయాలన్నారు.. కొత్త నియామకాలు చేపట్టి,మహాలక్ష్మి పథకానికి సంబంధించి ప్రతినెల 350 కోట్ల రూపాయలు విడుదల చేయాలన్నారు.మహాలక్ష్మి మహిళా ప్రయాణీకులకు జీరో టికెట్ బదులు, ఉచిత బస్ పాస్ కార్డు ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ జీవో నెం.30 లో పేర్కొనబడిన ఉత్తర్వుల ప్రకారం ఆర్టీసి ఉద్యోగులకు కూడా వయసు పరిమితిని 44 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి కార్మికులకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ కో చైర్మన్.లక్ష్మణ్, జి. పి సింగ్, సభ్యులు పి. దేవయ్య, ప్రకాష్, శ్రీనివాస్, రఘు నాయక్, మదన్, గణేష్, బి. శ్రీనివాస్, శ్రీహరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన



**రాయికల్ నవంబర్ 5(జనం సాక్షి)** :రాయికల్ మండలం కుర్మపల్లె గ్రామంలో శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన శ్రీ ఆంజనేయ శివ పంచాయతన యంత్ర విగ్రహస్థాపన మహెూత్సవం కనుల పండువగా మంగళవారం రోజున భక్త జనల మధ్య వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హనుమాన్ దేవాలయంలో వేద పండితుల మంత్రో త్సవాలతో విగ్రహ ప్రతిష్టాపన చేశారు. అనంతరం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సుమలత రాజమల్లు,మాజీ ఎంపీటీసీ బాలె చంద్ర శేఖర్, నామని లక్ష్మి నరసయ్య, చిట్యాల భూమయ్య, అజిత్ రావు ,ఉరుమడ్ల వాసు, ఉప సర్పంచ్ మల్లేష్, పురోహితులు గురులింగ మఠం గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాలుగోన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుడికి ఆర్థిక సహాయం



**కమ్మర్పల్లి05నవంబర్(జనంసాక్షి)** ఉప్లూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న స్వామి కరెంటు షాక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన యువకులు 2006- 07 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులందరూ కలిసి స్వామి వైద్య ఖర్చు నిమిత్తం 15 వేల రూపాయల ఆర్థిక సహాయం మంగళవారం రోజున అందించడం జరిగింది. యువకులు చేసిన ఆర్థిక సహాయానికి గ్రామ ప్రజలు అభినందించారు. బాధిత కుటుంబ సభ్యులు యువకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్,శివ,అజర్,ముఖిమ్ తదిత రులు పాల్గొన్నారు.

## కుల ఘణన పకడ్బందీగా నిర్వహించాలి

నిజాంసాగర్ నవంబర్ 5 (జనంసాక్షి) ఉమ్మడి నిజం సాగర్ మండలాల్లో నిర్వహించనున్న కుల గణన కార్యక్రమంలో నిజంసాగర్ మండలంలోని అచ్చంపేట రైతు వేదిక నందు మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగననను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సర్వేకు సంబంధించిన టిఒటి ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఎమ్మార్వోలు, ఎంఈఓ లు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు పుస్తె మట్టెలు వితరణ



**ముస్తాబాద్ నవంబర్ 5( జనం సాక్షి )** ముస్తాబాద్ మండలం చికోడ్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి గూడెం వాస్తవ్యులు చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు దృష్టికి బాధ నరేష్ తీసుకెళ్లడంతో వారు వధువు కు పుస్తెమట్టెలు చీర పంపియడం తోబీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ ఆధ్వర్యంలో పుస్తె చీర వధువుకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధ నరేష్ మాట్లాడుతూమా మా గ్రామానికి అన్నివేళలా సేవలు అందిస్తున్న చిట్నేని మాధవ్ వెంకటేశ్వరరావు కు గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చీకోడ్ గ్రామంలో లో నిరుపేద పేదింటి పెళ్లికి భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ ఓబీసీ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి గున్నాల రమేష్ గౌడ్ రు 2,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గున్నాల రమేష్ గౌడ్ మాజీ ఆరో వార్డ్ మెంబర్ రాజు యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షుడు గూడ బాలేశ్వర్ రెడ్డి,సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**రాయికల్ నవంబర్ 5(జనం సాక్షి):**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అల్లిపూర్ పరిధిలోని సింగారావుపేట. శ్రీరాంనగర్. గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం రోజున సంఘ అద్యక్షులు యాదవనేని రాజలింగం ప్రారంభించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని తాలుతప్ప లేకుండా క్లీన్ చేసి ,మ్యాచర్ నిబంధనలకు అనుగుణంగా ఉండే విధంగా చూసుకుని, కొనుగోలు కేంద్రాల లోనే అమ్ముకోవాలి. గవర్నమెంట్ ప్రకటించిన మద్దతు ధర పొందగలరు తెలిపినారు. ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ బత్తుల మహాదేవయ్య, తాజా మాజా సర్పంచ్ దన్నపునేని రామచంద్రరావు, రాజమౌళి ఏఎంసీ వైస్ చైర్మన్ బర్కం మల్లేశం, సాయి రెడ్డి, లక్ష్మీనారాయణ, బాలయ్య మల్లేశం లచ్చం,, సంఘ సీఈవో ఉపేందర్ రావు, సురేష్, గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నిధులు కేటాయించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

## బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్




**కరీంనగర్ ప్రతినిధి, నవంబర్ 05 (జనంసాక్షి)**కరీంనగర్ అభివృద్ధికి నిధులు కేటాయించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని బి.ఆర్.ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం... స్వరాష్ట్రంలో పండుగలను గొప్పగా నిర్వహించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో పండుగల ప్రభావం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీపావళి పండుగ వేళ... దక్షిణ భారతదేశంలో 2వ దైన తీగెల వంతెన చీకట్లో మగ్గిపోయిందని తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహం నుండి ఒద్యారం వరకు ఏర్పాటు చేసిన లైట్లలో సగం వెలగడం లేదని చెప్పారు. ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నగరంలో 14 జంక్షన్ లను లేటెస్ట్ ఫౌంటెన్ లతో గొప్పగా అభివృద్ధి చేస్తే... ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో వాటి పరిస్థితి మూన్నాళ్ళ ముచ్చటగా మారిపోయిందని తెలిపారు. నగరంలోని ఆర్ అండ్ బి రోడ్లు చెడిపోతే చివరకు మరమ్మత్తులు కూడా చేయించలేని పరిస్థితిలు నెలకొన్నాయని వివరించారు. కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిపోయిందని, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచిపోయిందని, కానీ ఇప్పటివరకు అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ 55 డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఎన్యూమరేటర్లు..సూపర్ వైజర్లకు శిక్షణ

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ




**గోదావరిఖని, జనం సాక్షి:** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ ,కుల సర్వే ( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు ఎన్ టి పి సి మిలీనియం హాల్లో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ, రామగుండం మండల తహసీల్దార్ కుమార స్వామి, రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ రాజలింగు, మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య , ఎ సి పి శ్రీధర్ ప్రసాద్, టి పి ఎస్ నవీన్ సూపరింటెండెంట్ యులు, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ లింగారెడ్డి శిక్షణ ఇచ్చారు.కాగా రేపటి నుండి ఇంటింటికి వస్తున్న సిబ్బందికి పూర్తి వివరాలు అందించి సహకరించాలని గృహస్థులను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ కోరారు. ఆధార్, ఆహార భద్రతా కార్డు, ధరణి తదితర వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

# లక్ష్మినగర్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు



**గోదావరిఖని, జనం సాక్షి:**భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సభ్యత్వ నమోదులో భాగంగా మూడు నాలుగు ఐదు తారీకు లో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మంగళవారం స్థానిక వీకే రెడ్డి లక్ష్మీనగర్ తిరుమల నగర్ లో స్పెషల్ డ్రైవ్ ను భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ స్పెషల్ డ్రైవ్ ను సామాన్య ప్రజానీకంతో పాటు వ్యాపారస్తులను ప్రత్యక్షంగా కలుస్తూ వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకుంటూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. గత రెండు నెలలుగా రామగుండం నియోజకవర్గంలో నత్తనడకగా నడుస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి ఊపు తీసుకురావడంలో భాగంగా ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్ లో గణనీయంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్తలు అందరూ పాల్గొని దాదాపుగా 20 మంది ముఖ్య కార్యకర్తలను ఒక్కొక్కరు 100 చొప్పున దాదాపుగా 2000 సభ్యత్వాన్ని ఈరోజు పూర్తి చేయడం జరిగింది. ఈనెల 10వ తారీఖు లోపు భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్తలు అందరూ ముఖ్యమైన నాయకులు ఒక్కొక్కరు 100 చొప్పున దాదాపుగా 200 మంది క్రియాశీల సభ్యులు క్రియాశీల సభ్యత్వము చేసుకోవడానికి ఎలిజిబిలిటీ వచ్చే విధంగా కార్యకర్తలందరికీ ప్రతి కార్యకర్త క్రియాశీలక భూమిక పోషించి ప్రతి బూతులో ఇద్దరుకు తగ్గకుండా క్రియాశీల సభ్యులు చేయడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోదామని ఈ సందర్భంగా వారు తెలియజేయడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మహావాది రామన్న భారతీయ జనతా పార్టీ యువ రాష్ట్ర నాయకులు సోమారపు అరుణ్ కుమార్ భారతీయ జనతా పార్టీ మాజీ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు జనగామ సాగర్ జనగామ శివరామకృష్ణ కాదాసీ శంకర్ భారతీయ జనతా పార్టీ దళిత మూర్చ మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు దెబ్బట కమలాకర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సప్ప నాగరాజు గోశిక రమేష్ పుల్లూరి మహేందర్ గుండబోయిన గట్టయ్య సాగి కిషన్ రావు రాజేందర్ భీమ సుధీర్ చిలుముల సాగర్ అంబటి సతీష్ ఈదునేరి మల్లేష్ అంబటి తిరుపతి శివ ములుగురి వీరయ్య రాజేందర్ మంజుల మేడి రాజు ప్రసన్న మేకల సతీష్ అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# విరాట్ కోహ్లీ కప్ కైవసం చేసుకున్న రేగుంట టీం




**మల్లాపూర్ నవంబర్ 05(జనం సాక్షి)**మల్లాపూర్ మండలం లోని విరాట్ కోహ్లీ జన్మదినం సందర్భంగా మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించ్చగా వారం రోజులుగా సాగుతున్న టోర్నీలో వి. వి రావుపేట్ వర్సెస్ రేగుంట జట్లు ఫైనల్ కి చేరుకోగా ఫైనల్ మ్యాచ్ లో రేగుంట జట్టు విజయం సాధించిన. రేగుంట జట్టుకు మరియు రన్నర్ గా నిలిచిన వి.వి. రావుపేట్ జట్లకు బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్ గారు విన్నర్ కప్ రన్నర్ కప్ లు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు శ్రీకాంత్, వినోద్, బర్గవ్, నాయకులు బిట్ల నరేష్, ఆకుల సతీష్ మరియు క్రీడాకారులు,క్రీడ అభిమానులు పాల్గొన్నారు

# జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**జమ్మికుంట, నవంబర్ 5 ( జనం సాక్షి):**హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం జమ్మికుంట,ఇల్లందకుంట మండలాలలోని వివిధ గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అందజేశారు. పేదలకు ఆర్థిక సహాయం అందించాలనే ధృఢమైన సంకల్పంతో ఆయన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలం మాజీ ఎంపీపీ మమత దుర్గాప్రసాద్, ఇల్లంతకుంట మండల మాజీ ఎంపీపీ పావని వెంకటేష్, జమ్మికుంట మండలం నాయకులు, ఇల్లంతకుంట మండల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ ఆదేశాలతో ధాన్యం సేకరణ వేగవంతం



**గంభీరావుపేట నవంబర్ 5(జనం సాక్షి)** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో కలెక్టర్ ఆదేశాలతో, ధాన్యం కొనుగోలు వేగవంతం చేశారు. దీనితో సోమవారం ఒక్కరోజే దాదాపు మండలంలోని శివశక్తి రైస్ మిల్లులో ,ట్రాక్టర్లు క్యూ లైన్లు మొదలయ్యాయి .దీనితో కొనుగోల సేకరణ వేగం పెంచారు ఒకే రోజు దాదాపు. ఒక్క శివశక్తి రైస్ మిల్ లోనే 15 ట్రాక్టర్లు క్యూ లైన్లో నిలబడ్డాయి.

# డాక్టర్ సీటు సాధించిన డ్రైవర్ కుమారుడు సన్మానించిన బోధన్ డిపో మేనేజర్



**బోధన్, నవంబర్ 5 ( జనంసాక్షి ) :** బోధన్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న మేఘ్య కుమారుడు చంద్రకాంత్ డాక్టర్ సీటు సాధించడంపై బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేయడంతో పాటు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. బోధన్ డిపో లో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న మేఘ్య కుమారుడైన చి. చంద్రకాంత్ మొన్న జరిగిన నీట్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ లో మంచి ర్యాంకు తెచ్చుకొని ఎంబిబిఎస్ సీట్ సాధించడం జరిగింది. ఈ మేరకు చంద్రకాంత్ తో పాటు వారి కుటుంబ సభ్యులను బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్ ఘనంగా పాటు భవిష్యత్తులో డాక్టర్ గా విధులు నిర్వహించి మెరుగైన సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ డిపో ఎంఎఫ్ శ్రావణ్ కుమా ర్, ఎస్టీఐ లక్ష్మణ్, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జైతాపూర్‌లో యువకుడు అదృశ్యం



**ఎడపల్లి, నవంబర్ 5 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామానికి చెందిన సత్య సాయి ( 19 ) ఈనెల 4వ తేదీ సోమవారం నుండి కనబడుటలేదని ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి మంగళవారం తెలిపారు. జైతాపూర్ గ్రామానికి చెందిన కంటె వెంకటేశ్వరరావు డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న కొడుకు సత్యసాయి సోమవారం సాయంత్రం ఇంట్లో నుండి వెళ్లి ఇప్పటివరకు ఇంటికి రాకపోవడంతో తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వివరించారు.

# న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు




**చొప్పదండి, నవంబర్ 05 (జనం సాక్షి):** మండలంలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. పోక్సో మాదకద్ర చట్టాలు, బాలల హక్కులు,బాల్య వివాహాలు ర్యాగింగ్ చట్టాలు పైన అవగాహన కలిగించారు. బాల్య, టీనేజ్ దశలో తెలిసి తెలియకుండా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలి వివరించారు. పేదలకు కోర్టులు ఉచిత న్యాయ సేవలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు , జిల్లా డిఫెన్స్ కౌన్సిలర్ అడ్వకేట్ మహేష్, మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు, ఎస్ఐ అనూష , పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్ విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన దేశంలోనే చారిత్రాత్మకం

## సర్వేను ప్రజలంతా విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు



**జమ్మికుంట, నవంబర్ 5 (జనం సాక్షి):**కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఈనెల 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు అన్నారు. ఈ సందర్భంగా రామారావు మీడియాతో మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సూచించారు. అలాగే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించాలని ఇంగిలే రామారావు కోరారు.

# జిల్లా ఫోటోగ్రఫీ ముఖ్య సలహాదారుడిగా చంద్రమౌళి



**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 05 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ముఖ్య సలహాదారునిగా 8వ కాలనికి చెందిన లగిశెట్టి చంద్రమౌళిని నియమించారు. మంగళవారం జిల్లాలో జరిగిన సమావేశంలో ఆయనను ముఖ్య సలహాదారునిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ...జిల్లా ఫోటో, వీడియోగ్రాఫర్ల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తన నియమాకానికి సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి మొహ్మద్ ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్ కుమార్, జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# కుల ఆర్థిక సర్వేను సక్రమంగా నిర్వహించాలి

## మండల ప్రత్యేక అధికారి

**నాగిరెడ్డిపేట్ నవంబర్ 5 (జనం సాక్షి)...**కుల ఆర్థిక సర్వేను మండలంలోని అన్ని గ్రామాలలో పకడబందిగా నిర్వహించాలని మండల ప్రజలకు అధికారి రత్నం ఎనుమా రైటర్లకు సూచించారు.ఆమె మంగళవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుల గణన ఆర్థిక సర్వే నిర్వహించే ఎనుమ రైటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో నేటి నుండి చేపట్టే కులగణన ఆర్థిక సామాజిక సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎనుమారేటర్లు క్లస్టర్ వైస్ సూపర్వైజర్లు సర్వే పక్కన బంద్గా చేపట్టాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ప్రభాకర్ చారి,మండల విద్యాధికారి వెంకట్రాంరెడ్డి,అధికారులు, ఎనిమ మారేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతిపై వెళుతున్న ప్రాజెక్ట్ అధికారికి ఆత్మీయ సన్మానం



**రామగిరి, జనం సాక్షి:** స్థానిక జి ఏం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1 ఉపరితల గని ప్రాజెక్ట్ అధికారిగా విధులు నిర్వహిస్తూ, కార్పోరేట్ ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న నలజాల రాధాక్రిష్ణను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావుతో పాటు వివిధ గనులు, విభాగాధిపతులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓసిపి-1 ఉపరితల గని ప్రాజెక్ట్ అధికారిగా విధేయతతో, అంకిత భావంతో వారి అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఓసిపి-1 ఉపరితల గనికి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడం, ఇటీవల జాతీయ స్థాయి 5 స్టార్ రేటింగ్ పురస్కారం అందుకోవడంలో ప్రాజెక్ట్ అధికారిగా వారి పాత్ర కీలకమన్నారు. కార్పోరేట్ ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందినందుకు గాను వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎజిఎం పి.శ్రీనివాసులు, డి.జి.ఎం.లు కె.చంద్రశేఖర్, కాశీవిశ్వేశ్వరరావు, రాజేంద్ర కుమార్, పి.రాజారెడ్డి, ఏరియా సర్వే అధికారి డి.జనార్ధనరెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, అధికారులు ధూప్ సింగ్, నాగేశ్వరరావు, ఉదయ్ హరిజన్, ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,షబ్బీరుద్దీన్, రాజేశ్వరి, కళ్యాణ్, గుర్రం శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కమీషన్ల కోసమే గన్ని బ్యాగుల టెండర్లు

### కార్పొరేషన్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్ ప్రతినిధి, నవంబర్ 05 (జనంసాక్షి)**కమీషన్ల కోసమే గన్ని బ్యాగుల టెండర్లు వేశారని మాజీ కార్పొరేషన్ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. కరీంనగర్ లోని హోటల్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల దగ్గర నుంచి ధాన్యం కొన్న తర్వాత దాన్ని బియ్యం గా తయారుచేసి గన్ని బ్యాగుల్లో నింపుతారు. ఆ గన్ని బ్యాగులకు ఇటీవల టెండర్ పిలవడం జరిగిందని తెలిపారు. తాను సివిల్ సప్లై చైర్మన్ గా ఉన్నప్పుడు రూ. 14.50 నుంచి 16 రూపాయల వరకు ఒక్క గన్ని సంచికి టెండర్ పిలవడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం పెట్టిన టెండర్ లో ఎందుకు నిబంధనలు మార్చారని ప్రశ్నించారు. ఓ సిపాలిష్ ద్వారా టెండర్ లో నిబంధనలు మార్చారని తెలిపారు. అతడే కమీషన్లు వసూలు చేస్తున్నాడని, షాడో మంత్రిగా పనిచేస్తున్నాడని వివరించారు. ఆ షాడో వ్యక్తి ద్వారానే ప్రతి పని అవుతుందని తెలిపారు. అతడి ద్వారానే కమీషన్లు ముడుతున్నాయని, అధికారుల ట్రాన్స్ఫర్లు అతడు చెప్తేనే అవుతున్నాయని తెలిపారు. టెండర్లను సైతం నిబంధనలు మార్చి వారికి అనుకూలమైన వారికి అప్పగించారని మండిపడ్డారు. ఒక్కో గన్ని సంచిపైన తొమ్మిది రూపాయలు అదనంగా వేస్తున్నారని దీంతో 63 కోట్ల రూపాయల కమిషన్లు మహారాష్ట్రలో జరిగే ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీకి ఆ అమౌంట్ను పంపించేందుకు ఓ సాడో వ్యక్తి ద్వారా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆ టెండర్ కూడా పాత ఏడుకోట్ల గన్ని బ్యాగుల సరఫరకు మాత్రమేనని వివరించారు. మహేశ్వర్ రెడ్డి ప్రతిరోజు రైతుల కోసం మాట్లాడుతున్నారని ఈ విషయంపై కేంద్రానికి ఫిర్యాదు చేయాలని లేకుంటే ఆమె కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. తెలంగాణలో కనిపిస్తున్నాయని వివరించారు. హరీష్ రావును అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మాకు అరెస్టులు కొత్త కాదని తెలంగాణ కోసం అనేకసార్లు జైలుకు వెళ్లొచ్చామని హెచ్చరించారు.

# బీసీల హక్కులను కాపాడుకోవాలి

## కుల గణనలో 139 బీసీ కులాలు సహకరించాలి

### బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్



**శంకరపట్నం నవంబర్ 5 జనం సాక్షి**కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలో బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ కుల గణనలో 139 బీసీ కులాలు ఏకం కావాలి పిలుపునిచ్చారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈనెల6 నుండి కుల గణన నిర్వహిస్తుండగా బిసి కులాల చెందిన విద్యార్థులు, యువజనులు, ఉద్యోగులు, మేధావులు కులగణనకు ప్రతి ఒక్కరు సహకరించి బీసీల జనాభాను ప్రభుత్వానికి తెలియపరిచి రిజర్వేషన్ శాతాన్ని పెంచుకునేందుకు సహకరించాలని కోరారు. బీసీ హక్కుల సాధనకై ఏర్పడిన బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ చేసిన పోరాటాల ఫలితంగానే ఈ కులగణన జరుగుతుందని, కుల గణన సాధన కోసం బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ ప్రాణాలకు లెక్క చేయకుండా 10 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశారని ఆయన పోరాట ఫాలితంగానే ఈ విజయం సాధించామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణనలో 139 బిసి కులాలకు చెందిన ప్రజలు ఎక్కడికక్కడ తమతమ కులాల జనాభా లెక్కల వివరాలను ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లకు సమగ్ర కులాల సమాచారం అందజేయడం ద్వారా జనాభాలో అధిక శాతం బీసీలు భవిష్యత్తులో అనేక రకాలైన ఉపయోగాలు ఉంటాయని విద్య, వైద్య, ఉపాధి రంగాలతో పాటు రిజర్వేషన్లు రాజకీయంగా ఎదుగుదలకు ఉపయోగపడే ఈకులగనన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సామాజిక గణన పై అవగాహన

**పెద్ద కొడప్గల్ 05 నవంబర్ 2024 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం మండల ప్రత్యేక అధికారి కిషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులకు సామాజిక గణన పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బుధవారం నుండి ప్రారంభించే ఇంటింటి కుటుంబ సర్వే విధి విధానాలు, చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఎలాంటి పొరపాట్లు తలెత్తకుండా క్షుణ్ణంగా సర్వే నిర్వహించాలని, ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత సూపర్వైజర్లకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్, ఇంచార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈ సుకుమార్ రెడ్డి, మండల విద్యాధికారి ఏపీవో సుదర్శన్, ఎంపీఎస్ఓ సాయిలు, ఆర్ఐ అంజయ్య, ప్రధానోపాధ్యాయురాలు కమల, తదితరులు ఉన్నారు.



# వినయ్‌రెడ్డి వినయానికి అరబ్ షేక్ ఫిదా!



- ప్రజాసేవలో చురుకైన వ్యక్తి అంటూ కితాబు
- యూత్ ట్రెండ్ లీడర్‌గా నిలుస్తున్నారని హర్షం
- విషయాన్ని వెల్లడించిన గల్ఫ్ కార్మికుడు దీపక్ రాజ్



సాధారణ యువకుడి నుంచి ఓ ఉన్నతమైన నేతగా ఎదిగిన వ్యక్తిత్వానికి చిరునామా ప్రొద్దుటూరి వినయ్‌రెడ్డి. సౌమ్యుడిగా, అందరివాడిగా అనతికాలంలో ఆదరణ పొందిన ఆయన ప్రజా నాయకుడిగా నిలుస్తున్నారనడంలో సందేహం లేదు. ఎలాంటి హంగూ ఆర్భాటాలకు తావివ్వకుండా నిరాడంబరుడిగా నిలుస్తున్న ఈ యువ నాయకుడు ఇప్పటికే అగ్రనేతల మన్ననలు పొంది క్రియాశీలక రాజకీయాల్లో రాణిస్తున్నారు. గడిచిన ఎన్నికల్లో సాంకేతికంగా ఓటమి పాలైనా ప్రజల దృష్టిలో నైతిక విజయం సాధించారు. ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడిగా, యువతకు రోల్‌మోడల్‌గా నిలుస్తున్న ఆయన వ్యక్తిత్వానికి అరబ్ షేక్ కూడా ఫిదా అవ్వడం విశేషం..!!

**నిజామాబాద్/ఆర్మూర్, నవంబర్ 5 (జనంసాక్షి) :** ఇటీవల దీపావళి పండుగ సందర్భంగా దుబాయ్‌లోని అల్‌వలీద్ కంపెనీస్ అధినేత అరబ్ షేక్ ముతవా అల్ అజీజ్ కూడా వినయ్‌రెడ్డి విషయంలో ఓ ఆసక్తికర కామెంట్ చేయడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. తమ కంపెనీలో పనిచేసే భారతీయులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమంలో పాల్గొన్న అరబ్ షేక్.. సోషల్ మీడియాలో వినయ్‌రెడ్డి సేవలను పరిశీలిస్తుంటానని పేర్కొనడంతో తెలంగాణ కార్మికుల హృదయం ఉప్పొంగింది. సదరు కంపెనీలో ఇన్‌చార్జిగా పనిచేస్తున్న ఆర్మూర్‌కు చెందిన తోట దీపక్ రాజ్‌తో ఈ విషయం స్వయంగా చెప్పడం విశేషం. 'మీ గ్రామానికి చెందిన ప్రొద్దుటూరి వినయ్‌రెడ్డి సేవా కార్యక్రమాలను సోషల్ మీడియా పోస్టుల్లో చూస్తుంటాను. చురుగ్గా స్పందిస్తుంటారు. నాకు వీలున్నప్పుడల్లా తెలుగులో ఉండే పోస్టులను గూగుల్‌లో అరబ్ భాషలోకి ట్రాన్స్‌లేట్ చేసి చదువుతాను' అని అరబ్ షేక్ చెప్పిన మాటలకు ఆశ్చర్యపోవడం అక్కడున్న కార్మికుల వంతయ్యింది. తమ ప్రాంతానికి చెందిన నాయకుడి పేరు దుబాయ్ షేక్ నోటి వెంట వినగానే సంతోషంగా అనిపించిందని దీపక్‌రాజ్ సహా పలువురు ఆ కంపెనీ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.



## నిజంగా రియల్ హీరో..

ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ కండువా కప్పుకున్న వినయ్‌రెడ్డి రాజకీయ జీవితంలో అదో కీలక మలుపు. ఆర్మూర్ నియోజకవర్గం నుంచి పలువురు టికెట్ ఆశించినప్పటికీ ప్రజల్లో మంచిపేరున్న వినయ్‌రెడ్డికే అసెంబ్లీ టికెట్ కేటాయించడం ఆయన నాయకత్వానికి నిదర్శనం. గతంలో ఇతర పార్టీలో ఉన్నప్పుడు సైతం ప్రజల బాగోగులు చూసిన ఏకైక వ్యక్తిగా ఆయన పేరొందారు. గెలుపోటములతో సంబంధం లేకుండా నాటినుంచి నేటిదాకా నిరంతరం ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్నారు. ఆరోగ్య పరంగా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా తనవంతు చేయూతనిస్తున్నారు. ఆర్మూర్ నియోజకవర్గవ్యాప్తంగా గ్రామగ్రామానా తన సేవలను విస్తరించారు. శివాజీ విగ్రహాలకు తోడ్పాటు ఇచ్చి యువతలో స్ఫూర్తినింపారు.

## శక్తివంచన లేకుండా..

అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్మూర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేసిన వినయ్‌రెడ్డి స్వల్ప మెజారిటీతో ఓటమి పాలయ్యారు. అయినా కుంగిపోలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ముందు గ్రామాగ్రామానా చేరికలను ప్రోత్సహించారు. యూత్‌ను ఆకర్షించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇన్‌చార్జిగా పనిచేసి కాంగ్రెస్ ఓటు బ్యాంకు నిలబెట్టడంలో కీలకపాత్ర పోషించారు. ఓటమి పాలైన ఏ నాయకుడైనా అసహనంతో ప్రజాసేవకు దూరంగా ఉంటారు. దానికి భిన్నంగా నిరంతరం నియోజకవర్గ ప్రజలతోనే ఉంటూ ఆపదలో అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ చేర్చేందుకు కృషిచేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజాభివృద్ధి పథకాలపై ఊరూరా అవగాహన కల్పించేలా సోషల్ మీడియాలోనూ చురుగ్గా ఉంటున్నారు. ప్రతి ఒక్కరి సమస్యపైనా స్పందిస్తూ రియల్ లీడర్ అనిపించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో వినయ్‌రెడ్డిని చట్టసభల్లోకి కచ్చితంగా పంపిస్తామని స్థానిక యువకులు, నియోజకవర్గవాసులు కూడా చెబుతుండటం గమనార్హం.

# విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అలవర్చాలి

**జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి**
**లాలాపేట్‌లో నారాయణ స్కూల్ వార్షిక క్రీడా సమారంభం**




**హైదరాబాద్ (జనంసాక్షి) :** లాలాపేట్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో నారాయణ స్కూల్ తార్నాక బ్రాంచ్ వారిచే నిర్వహించిన అన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో పలు క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి, వీటిలో రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, రీలే రేస్ వంటి విభిన్న విభాగాలు ఉండటం విశేషం. విద్యార్థులు తమ సత్తా చాటుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా మెడల్స్, ట్రోఫీలు, సర్టిఫికేట్లు అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రీడల ద్వారా కలిగే శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణ, టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాల పట్ల విలువలను వివరించి, వారిని ప్రోత్సహించారు అలాగే క్రీడలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచి భవిష్యత్తులోనూ జీవితంలోనూ ఎదిగే మార్గం చూపుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజిఎం బాల పరమేశ్వరరావు, హెచ్‌ఆర్ లక్ష్మి గౌరీ, ప్రిన్సిపాల్ ప్రవీణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

